విద్యార్థులకు అభినందన



విద్యార్థులను సన్మానిస్తున్న డీఈఓ సుశీందర్‌రావు

శంషాబాద్ రూరల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన పెద్దషాపూర్ పాఠశాల విద్యార్థిని కె.పూజను గురువారం జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అభినందించారు. 574 మార్కులతో ఉత్తీర్ణత పొందిన ఆమెతో పాటు 504 మార్కులు సాధించిన ఎస్.సిద్దును శాలువాతో సన్మానించారు. భవిష్యతులో ఉన్నత చదువులు చదువుకుని తల్లిదండ్రుల, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయుడు గోపాల్, ఉపాధ్యాయులు దీప, విజయ్‌కుమార్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



శంషాబాద్ రూరల్: రెండు దశాబ్దాల క్రితం ఒకే చోట చదివిన విద్యార్థులు.. మరోసారి ఓ చోట చేరి.. అలనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ సరదాగా గడిపారు. మండలంలోని నర్కూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి 1998–99వ బ్యాచ్ టెన్త్ విద్యార్థులు గురువారం సమావేశమయ్యారు. విద్యార్థులతో పాటు వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

వడగళ్ల వర్షం



బండ్లగూడ జాగీర్‌లో కురిసిన వడగళ్లు



బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక్కసారిగా వర్షం దంచికొట్టింది. సాయంత్రం వడగళ్లతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. సీసం గోలి సైజులో ఉన్న వడగళ్లు కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కురిశాయి. వర్షానికి తోడు వడగళ్లు కురవటంతో రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై వర్షాపు నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

రాజేంద్రనగర్‌లో...

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లో గురువారం రాత్రి వడగళ్ల వాన కురిసింది. రాత్రి 7 నుంచి 7.10 గంటల వరకు వడగళ్లు కురిశాయి. ఈదురు గాలులతో ప్రారంభమైన వర్షం భారీగా కురిసింది. అర గంట పాటు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధానంగా రాజేంద్రనగర్ ఎన్‌పిఎ రేడీ రోడ్డు, గాంధీనగర్, హనుమాన్‌నగర్, బుద్వేల్, ఉప్పర్‌పల్లి, హైదర్‌గూడ రోడ్డు, శివరాంపల్లి, ఎర్రబోడాలోని ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురయ్యారు.

యువజన సంఘం అధ్యక్షుడిగా గిరి

శంషాబాద్: కొత్వాల్‌గూడ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేవెళ్ల గిరి, ప్రధాన కార్యదర్శిగా రాకేష్, కోశాధికారి పిల్లి రాహుల్, ఉపాధ్యక్షులుగా రాములు, సిద్ధం విజయ్, జాయింట్ సెక్రటరీగా చెరుకుల శ్రీనివాస్ నియమితులయ్యారు. కార్యక్రమంలో చేవెళ్ల రాజేష్, పత్తి నర్సింగ్‌రావు, శ్రీనివాస్, పంబాల చంద్రయ్య, శేఖర్, ఆవుల బెంజిమెన్, చేవెళ్ల కృష్ణ, చేవెళ్ల రమేష్, పిల్లి ప్రేమ్‌రాజ్, ఎలీషా, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

రాయదుర్గం: కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. మధురానగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో ఎమ్మెల్సీ ప్రభాకర్, ఖైరతాబాద్ ఇన్‌చార్జీ విజయారెడ్డి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో కంటి, దంత పరీక్షలు నిర్వహించారు. మందులను పంపిణీ చేశారు.అసోసియేషన్ అధ్యక్షుడు అభిషేక్‌గౌడ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. నాయకులు అక్బర్, నర్సింగ్‌రావు, శశాంక్‌రావు, ముర్తజా,గోపాల్, సంగమేష్, కిరణ్, అమన్ పాల్గొన్నారు.



కాటేదాన్ డంపింగ్ యార్డు వద్ద జెండా ఎగురవేస్తున్న కార్మికనేతలు



శంషాబాద్ అంబేడ్కర్ విగ్రహం వద్ద...

ఘనంగా కార్మిక సంబురం

కార్మిక దినోత్సవాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా కార్మిక జెండాలను ఆవిష్కరించారు. పారిశ్రామిక వాడల్లో కార్మికులు జెండాలను చేతబూని ర్యాలీలు నిర్వహించారు. బైక్‌లపై కార్మిక జెండాలతో ప్రధాన రహదారుల్లో ప్రదర్శనలు చేపట్టారు. కార్మిక హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. కార్మిక హక్కుల సాధనే లక్ష్యంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. – మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్, మణికొండ, బండ్లగూడ



బండ్లగూడ చౌరస్తాలో...



నార్సింగిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



మణికొండలో...



ఖానాపూర్‌లో కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం



నార్సింగి ప్రభుత్వ ఆస్పత్రిలో...



బుద్వేల్‌లో...



రాజేంద్రనగర్ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్

రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ తథ్యం

రాజేంద్రనగర్: బీజేపీ జాతీయ కార్య నిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి చంద్రశేఖర్ తివారీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఎండోమెంట్ విభాగం రాష్ట్ర కన్వీనర్ సుదర్శన్ ప్రసాద్ తివారీ గురువారం ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుదర్శన్ ప్రసాద్ తివారీ రాజేంద్రనగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ... చంద్రశేఖర్ తివారీకి పార్టీ అధిష్టానం ఏ రాష్ట్రంలో బాధ్యతలు ఇచ్చినా ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టిందని గుర్తు చేశారు. గతంలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో బాధ్యతలను నిర్వహించి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం తెలంగాణలో బాధ్యతలు తీసుకున్నారన్నారు. ఆయన ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతుందని ఆయన ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి విముక్తి కోరుతున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో కావాలని ప్రజలు ముక్తకంఠంతో వెల్లడిస్తున్నారని తెలిపారు.



చంద్రశేఖర్ తివారీని కలిసిన సుదర్శన్ ప్రసాద్ తివారీ

మజ్జిగ పంపిణీ



మణికొండ: వేసవి ఎండలు మండిపోతుండటంతో ప్రయాణికులకు ఉపశమనం కలిగేలా నవ సేవా సంకల్ప ట్రస్ట్ వారు గురువారం మజ్జిగ పంపిణీని చేపట్టారు. మణికొండ మున్సిపాలిటీ, భాగ్యలక్ష్మీ కాలనీ మెయిన్‌రోడ్డుపై ట్రస్ట్ సభ్యులు పెద్ద ఎత్తున ఉచితంగా మజ్జిగను అందించారు. ట్రస్ట్ సభ్యులు మణి, అజార్, మహేష్‌లు మాట్లాడుతూ... మానవసేవే మాధవసేవగా గుర్తించి తమ ట్రస్ట్ తరఫున ఆస్పత్రులలో చికిత్సలు పొందుతున్న వారికి ఆహారం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు లాంటి ఇచ్చి ఆదుకుంటున్నామన్నారు. ట్రస్ట్ సభ్యులు నర్సింగ్‌రావు, భాస్కర్, సుధా, రామకృష్ణ, విష్ణు, రమేష్‌బాబు, కృష్ణకుమార్, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీతాల కోసం ఎన్‌ఐఆర్‌డీపీఆర్ కార్మికుల ధర్నా



ఎన్‌ఐఆర్‌డీపీఆర్ ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

ఏజీవర్సిటీ: ప్రపంచ మంతా మే ఒకటిన కార్మికుల దినోత్సవం జరుపుకొంటున్న వేళ జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్‌ఐఆర్‌డీపీఆర్) ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. జీతాల కోసం ధర్నా చేస్తున్నా తమను పట్టించుకునే వారు లేరని ఎన్‌ఐఆర్‌డీపీఆర్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల చివరి రోజునే జీతాలు ఇచ్చే వారని.. ఈ నెల మాత్రం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఉద్యోగులు, పెన్షనర్స్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు ధర్నాలో పాల్గొన్నారు. సంస్థలో 220 మంది శాశ్వత ఉద్యోగులు, 450 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరితోపాటు పెన్షనర్స్ కూడా ఉన్నారు. జీతాలు ఇతర సమస్యలు అడిగితే డైరెక్టర్ జనరల్ ఇతర అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డైరెక్టర్ జనరల్ ఏకపక్ష నిర్ణయాలతో ఉద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని తెలిపారు. దీంతోపాటు కాంట్రాక్టు సిబ్బందిని తొలగించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నారని ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఎన్‌ఐఆర్‌డీపీఆర్ ముందు నిరవధిక ధర్నా చేపడుతామని కార్మికులు తెలిపారు.

ఆనందరెడ్డికి శ్రమశక్తి అవార్డు

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డులోని ధాత్రిద కాలనీలో నివసిస్తున్న ప్రముఖ కార్మిక నాయకుడు కొండ ఆనందరెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు ప్రకటించింది. హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ స్వీయిజ్ బోర్డులో పని చేసే కార్మికుల సమస్యలను పరిష్కరించడం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న ఆనందరెడ్డి సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు బహూకరించారు. కార్మిక దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన పురస్కార ప్రదానోత్సవ సభలో ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖ కార్మిక నాయకుల సమక్షంలో ఆయనకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వాటర్ బోర్డు సంస్థ కార్మికులు ఆయనను అభినందించారు. కాలనీ నేతలు ఎం.శివరామిరెడ్డి, కొంపెల్ల కామేశ్వరరావు, కె.చంద్రశేఖరరెడ్డి, భాస్కరరెడ్డి, ఎస్.రామలింగం, ఎల్.మల్లయ్య, సుదర్శన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న ఆనందరెడ్డి

విద్యార్థులు క్రమశిక్షణతో సాగాలి

మైలార్‌దేవ్‌పల్లి: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ సూచించారు. పదవ తరగతి ఫలితాల్లో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గణేష్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పాపిశెట్టి కార్తీక్ రంగారెడ్డి జిల్లాలోని టాపర్‌గా నిలిచాడు. ఈ నేపథ్యంలో గురువారం పాఠశాల హెచ్‌ఎం మాధవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిశారు. విద్యార్థి పాపిశెట్టి కార్తీక్‌ను ఆయన అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే అందుకు తగ్గ ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు నవారు మాణిక్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా టాపర్ కార్తీక్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మణికొండ: దేశ వ్యాప్తంగా ప్రజలకు అందే పోస్టల్ సేవలు ఎంతో నమ్మదగినవని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన నార్సింగి మున్సిపాలిటీ, మంచిరేవులలో కొత్తగా ఏర్పాటు చేసిన పోస్టాఫీస్ శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పోస్టాఫీస్‌లో పొదుపు, రుణాలు, నగదు ట్రాన్స్‌ఫర్ లాంటి అనేక సేవలు అందిస్తున్నారన్నారు. ఇతర బ్యాంకులు, సంస్థలతో పోల్చితే అధిక వడ్డీలు ఇచ్చే సౌకర్యాలు పోస్టాఫీస్‌లో ఉన్నాయన్నారు. గండిపేట మండల పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రతి గ్రామంలో పోస్టాఫీస్‌లను ఏర్పాటు చేసి ఉత్తమ సేవలను అందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు కె.అశోక్‌యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కె.వేణుగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.మల్లేష్ ముదిరాజ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.



సేవింగ్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

యువత సంస్కారాన్ని పెంపొందించుకోవాలి

మైలార్‌దేవ్‌పల్లి: నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్యాంపును గురువారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ట్రస్ట్ ప్రతినిధులు ఏర్వ సత్యనారాయణ, అడ్వకేట్ భూపాల్, జయప్రదాదేవి, కాశీగారి యాదగిరి, డాక్టర్ చేతన్‌లు హాజరై కోర్సులను లాంచింగ్ చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ భూపాల్ మాట్లాడుతూ... పిల్లల భవిష్యత్తు కోసం వేసవి సెలవుల్లో ఉపయుక్తమైన శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విద్య, క్రీడా, నైపుణ్య అభివృద్ధికి సంబంధించి అనేక కోర్సులు అందించబోతున్నామన్నారు. సేవా భారతి తెలంగాణ కార్యదర్శి జయప్రదాదేవి మాట్లాడుతూ... యువత సంస్కారాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమ్మర్ క్యాంపుల ద్వారా తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలన్నారు. సమాజం పట్ల బాధ్యతతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దుకోవడానికి ఇది మంచి వేదిక అన్నారు. ఉపాధ్యాయుడు మహేశ్వర్ మాట్లాడుతూ... ఈ తరహా సమ్మర్ క్యాంపులు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే అవకాశం కల్పిస్తాయన్నారు. ఉపాధ్యాయులు మహేశ్వర్, దొంత రాజు, కొంపల్లి జగదీష్, లక్ష్మీ, చంద్రకళ, సామల యాదయ్య, క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, గొంత్యాల శ్రీనివాస్ గాయత్రి, తిరుపతమ్మ, హేమలత, శ్రావణి, రాజ్యలక్ష్మి, స్వప్న, ఐశ్వర్య, భార్గవి, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.



సమ్మర్ క్యాంపును ప్రారంభిస్తున్న ప్రతినిధులు

పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాలు

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో పారామెడికల్, ఇతర కోర్సులలో ప్రవేశాలకు ఏర్పాట్లు చేసినట్లు యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ మక్బూల్ అహ్మద్ గురువారం వెల్లడించారు. అలైడ్ హెల్త్ సైన్సెస్‌లో ఈ సంవత్సరం నుంచి పీహెచ్‌డీ కోర్సును ప్రవేశ పెడుతున్నామన్నారు. మాస్టర్ ఆఫ్ ఒకేషనల్ (ఎంఎల్‌టి అండ్ ఎంఐటీ) కోసం దరఖాస్తులను సమర్పించడానికి జూన్ 4 ఆఖరు అని వెల్లడించారు. పీహెచ్‌డీ అలైడ్ హెల్త్ సైన్సెస్(ఎంఎల్‌టి)లో అడ్మిషన్ కోసం దరఖాస్తులను మే 13వ తేదీ వరకు సమర్పించవచ్చన్నారు. వివరాలకు ఫోన్: 040–23006612, 1801.

ఎంసీఎస్-2024లో సత్తా చాటిన హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు తమ రాష్ట్రమైన మిజోరంలో ఉన్నతాధికారులుగా నియమితులయ్యారు. మిజోరం సివిల్ సర్వీసెస్ (ఎంసీఎస్–2024, కంబైన్డ్ కాంపిటీటివ్) పరీక్షలో ఇద్దరు హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు సత్తా చాటారు. మిజోరం సివిల్ సర్వీసెస్ పరీక్షలో టాప్ ర్యాంక్‌ను పూర్వ విద్యార్థి శామ్యూల్ మల్సామ్ జువాలా హెచ్‌సీయూలో ఎంఏ ఎకనామిక్స్ చదివారు. మరో పూర్వవిద్యార్థి జెలాలామ్‌పుయా పొలిటికల్ సైన్స్‌లో ఇంటిగ్రేటెడ్ ఎంఏ చదివారు.

దేశవ్యాప్త కులగణన భేష్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్‌కుమార్‌గౌడ్

మణికొండ: కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జనాభా గణనతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించాట్ని ప్రజలు హర్షిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. అంజన్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటంతో గురువారం మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, ఎం.నగేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ జెండాలను ఆవిష్కరించి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా జనాభా, కుల గణన చేపడితే దేశంలో ఉన్న దేశద్రోహులు, ఉగ్రవాదులు, ఇతర దేశాలనుంచి చొరబడిన వారి ఉనికిని కనిపెట్టడంతో పాటు జనాభా ప్రాతిపదికన నిధులను ఖర్చు చేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఇలాంటి కులగణన కేంద్ర ప్రభుత్వం చేస్తే దేశ వ్యాప్తంగా ప్రజలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. నాయకులు సి.బీరప్ప, జె.సిద్దప్ప, అనితాదేవి, జె.లక్ష్మి, పద్మజ, బి.శివకుమార్, బి.శంకర్, ఆనంద్‌రావు, డి.రాజేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఖానాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ ఆర్. ఆదిత్యరెడ్డి, నాయకులు శివరాజ్, బుచ్చిరెడ్డి, కృష్ణ, రాజేందర్, వెంకటేష్, నరేష్, రవియాదవ్, బ్రహ్మచారి, కుమార్, బలవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో...

రాజేంద్రనగర్: జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ గురువారం రాజేంద్రనగర్‌లో ఓబీసీ డివిజన్ మోర్చా అధ్యక్షుడు మల్లేష్ చారి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నాయకులు వై.శ్రీధర్, మల్లేష్ యాదవ్, సత్యనారాయణ ముదిరాజ్, హరికిషన్ జీ, వాసు, డివిజన్ అధ్యక్షుడు బాబురావు, విజయ్ కుమార్, బండారి బాలకృష్ణ, సందీప్ ముదిరాజ్, రాజ పహిల్వాన్, సోల్కర్ రెడ్డి, పి.సురేందర్, యాదగిరి, కోరని క్రాంతి, రాకేశ్ గౌడ్, ఎల్.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



మణికొండలో...



రాజేంద్రనగర్‌లో...